News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్ర కాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :19 | ఖమ్మం | ఆదివారం, మార్చి 9, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# ఆర్థిక ప్రగతికి ఆడబిడ్డలే అండ

- స్వయం సహాయక సంఘాల సహకారంతో ట్రిలియన్ డాలర్ల స్థాయిని సాధిస్తాం
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 33% సీట్లు అతివలకే
- మహిళా సంఘాలకు రైస్ మిల్లులు కేటాయిస్తాం
- 'మహిళా శక్తి' సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- టన్నెల్ కూలితే, పంటలు ఎండితే భారాస నేతలు సంబరపడుతున్నారని మండిపాటు

వివరాలు 2లో..

**పదేళ్ల గ్రహణం వీడింది**

మహిళా దినోత్సవం సందర్భంగా రాణీ రుద్రమ, చాకలి ఐలమ్మల స్ఫూర్తితో మా ఆడబిడ్డలు రాష్ట్ర రాజధానిలో తమ ఆత్మగౌరవాన్ని చాటారు. ఏ మార్పు కావాలని వారు ఆశీర్వదించారో ఇప్పుడది స్పష్టంగా కనిపిస్తోంది. తెలంగాణకు పట్టిన పదేళ్ల గ్రహణం తొలగి వారంతా ఇవాళ స్వేచ్ఛను పొందుతూ వెలుగులు చూస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి





## కొత్తగా రెండు గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు

- ఒకటి అమరావతిలో, మరొకటి శ్రీకాకుళం జిల్లాలో
- సాధ్యాసాధ్యాల పరిశీలనకు సన్నాహాలు
- కన్సల్టెన్సీ సంస్థల నియామకానికి టెండర్ల ఆహ్వానం



రాష్ట్రంలో రెండు గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణానికి ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. వాటిలో ఒకటి రాజధాని అమరావతిలో.. మరొకటి శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటుచేయాలని సంకల్పించింది. వీటికి

వివరాలు 2లో..

## టన్నెల్ చివర్లో సహాయ సిబ్బందికీ ముప్పు



- అందుకే రోబోలను వినియోగించనున్నాం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి
- సొరంగంలో కొంతదూరం వెళ్లి పరిశీలన

వివరాలు 2లో..

## తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా ఒక్క పార్లమెంటు స్థానం తగ్గదు

- నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణపై స్టాలిన్, రేవంత్ వ్యాఖ్యలను ఖండించిన కిషన్ రెడ్డి
- హిందీ భాషను ఎవరి పైనా బలవంతంగా రుద్దడం లేదని వెల్లడి
- కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామని వ్యాఖ్య

వివరాలు 2లో..




ఏఎన్ యూ బీఎడ్ ప్రశ్నాపత్నం లీక్...

## పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు

- బీఎడ్ మొదటి సెమిస్టర్ ప్రశ్నాపత్రం లీక్
- వెంటనే పరీక్షను రద్దు చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు
- ముగ్గురు నిందితులు ఒడిశాకు చెందినవారిగా గుర్తింపు

వివరాలు 2లో..




## ముగిసిన రంగన్న మృతదేహానికి రీపోస్టుమార్టం



- వివేకా హత్య కేసులో అత్యంత కీలక సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న
- కొన్ని రోజుల కిందట అనారోగ్యంతో మృతి
- తొలుత ఓసారి పోస్టుమార్టం... ఏమీ తేలని వైనం
- అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రభుత్వ పెద్దలు
- రంగన్న భార్య కోరిక మేరకు మరోసారి పోస్టుమార్టం
- కీలక అవయవాలు సేకరించిన ఫోరెన్సిక్ నిపుణులు

వివరాలు 2లో..

## రాజకీయ వారసులను నిర్ణయించేది రాష్ట్ర ప్రజలే

- పాదయాత్ర నన్ను మార్చేసింది
- క్షేత్రస్థాయి సమస్యలను బాగా అర్థం చేసుకొనేలా చేసింది
- డీలిమిటేషన్ సహా ఏ సమస్య వచ్చినా కేంద్రంతో మాట్లాడి పరిష్కరించుకుంటాం
- ఇండియా టుడే కాంక్లేవ్‌లో మంత్రి నారా లోకేశ్



యువగళం పాదయాత్ర తన ఆలోచనా ధోరణిని సమూలంగా మార్చేసిందని ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. 'అమెరికా కార్నెగీమెలన్‌లో అండర్ గ్రాడ్యుయేషన్, స్టాన్‌ఫర్డ్‌లో ఎంబీఏ చేసినా.. పాదయాత్రతోనే ఎంతో తెలుసుకోగలిగాను. ప్రతి నియోజకవర్గంలో నడిచి, ప్రజలతో మాట్లాడటం ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలను ఆకళింపు చేసుకొన్నాను. తాత, తండ్రి ముఖ్యమంత్రు లుగా చేసినా

వివరాలు 2లో..

## రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ ఏకం కావాలి



- తెలంగాణ ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలి: ఎంపీల సమావేశంలో భట్టి విక్రమార్క
- తెలంగాణ ఎంపీలతో మల్లు భట్టి విక్రమార్క సమావేశం
- కేంద్రం నుండి రావాల్సిన నిధులపై చర్చ
- హాజరైన అసదుద్దీన్ ఒవైసీ
- బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు గైర్హాజరు
- కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి మన సమస్యలను వివరించుదామన్న భట్టి

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి మన సమస్యలను వివరించాలని ఆయన అన్నారు. ఉన్నత భావాలతో ఎంపీలతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కేంద్రం నుండి రావాల్సిన నిధుల కోసం పోరాడాల్సి ఉందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన తెలంగాణ ఎంపీల సమావేశం జరుగుతోంది. ఈ సమావేశానికి మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్

వివరాలు 2లో..

# ఆర్థిక ప్రగతికి ఆడబిడ్డలే అండ

తెలంగాణలో మహిళా స్వయం సహాయక సంఘాల అండతో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వ్యాపారంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళలను తీర్చిదిద్దుతున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే బాధ్యత తనదేనన్నారు. ఇందిరా మహిళాశక్తిని ప్రపంచానికి ఆదర్శంగా నిలుపుతామన్నారు. వచ్చే శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో 33% సీట్లు మహిళలకే ఇస్తామన్నారు. చేతివృత్తుల వారి ఉత్పత్తులకు పన్నులను మినహాయిస్తామని భరోసా ఇచ్చారు. టన్నెల్ కూలితే, పంటలు ఎండితే భారాస నేతలు తనను తిడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించిన ఇందిరా మహిళాశక్తి సభలో సీఎం రేవంత్‌రెడ్డి ఇందిరా మహిళాశక్తి మిషన్-2025 విధానాన్ని విడుదల చేశారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే సౌరవిద్యుత్ ప్లాంట్లకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఆర్టీసీకి అద్దెకిచ్చేందుకు మండల సమాఖ్యల కోసం కొనుగోలు చేసిన 50 బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ... "మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగమిస్తుంది. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసినప్పుడే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉండాలని... వాటి నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించాం. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 1.30 కోట్ల జతల ఏకరూప దుస్తులను కుట్టే బాధ్యతను వారికే అప్పగించాం. మహిళా సంఘాల సమావేశాల కోసం ప్రతి జిల్లాకేంద్రంలో రూ.25 కోట్లతో ఇందిరా మహిళాశక్తి భవనాలను నిర్మిస్తున్నాం. సోలార్ విద్యుదుత్పత్తి ప్లాంట్లను వారికి అప్పగించాం. వారితో 1000 విద్యుత్ బస్సులు కొనిపించి, ఆర్టీసీకి అందజేస్తాం. రాజకీయాల్లో మహిళలు రాణించి, సమాజానికి సేవ చేయాలి.

**రైస్‌మిల్లులు, గోదాములూ మీకే**

మిల్లుల్లో ధాన్యాన్ని మాయం చేస్తున్న వారికి బుద్ధి చెబుతాం. ముమ్మందు ప్రతి మండలంలో మహిళలకు రైస్ మిల్లులు, గోదాములను నిర్మించే బాధ్యత అప్పగిస్తాం. ప్రభుత్వమే మీకు స్థలమిస్తుంది. రుణాలిస్తుంది. మీరే మిల్లులు, గోదాములను నిర్మించండి. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని మీరే మరాడించి రాష్ట్ర ప్రభుత్వానికి, ఎఫ్‌సీఐకి అందించండి. చేతివృత్తుల వారి ఉత్పత్తులకు పన్నులను తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టిని కోరుతున్నా. వారి పెట్టుబడికి రుణసాయం అందిస్తాం. పాఠశాలలు, గురుకులాల్లోని విద్యార్థులకు పోషకాహారాన్ని మహిళా సంఘాల ద్వారా సరఫరా చేయాలని నిర్ణయించాం. దీనిపై విధానాలను రూపొందించాలని సీఎస్, సెర్ప్ సీఈవోలను ఆదేశిస్తున్నా. వృద్ధ మహిళలకు అండగా ఉండేందుకు 65 ఏళ్ల వరకు వారిని స్వయం సహాయక సంఘాల్లో కొనసాగించాలని, ఆర్థిక నిర్వహణ తెలుసుకునేందుకు పదోతరగతి పాసైన ఆడపిల్లలను సంఘాల్లో చేర్చుకోవాలని ఆదేశించాం. ఆనాటి ఇందిరమ్మ శక్తి ... ఎన్టీఆర్ యుక్తి.. ఈ నాటి మీ రేవంతన్న స్ఫూర్తితో మీరు ముందుకెళ్లాలి. తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలి.

**అలాంటి వారు బాగుపడరు**

ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో పైకప్పు కూలితే, పంటలు ఎండితే భారాస నేతలు అకారణంగా నన్ను తిడుతున్నారు. ప్రజలకు కష్టమొస్తే ఆదుకోవడానికి ప్రయత్నించాలి. మీకున్న అనుభవంతో సూచన చేయాలి. ఇలా సంబరపడేవారు బాగుపడినట్టు చరిత్రలో లేదు" అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, సురేఖ, పొన్నం తదితరులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి... రాష్ట్రంలోని 2,82,552 మహిళా స్వయం సహాయక సంఘాల కోసం రూ.22,794 కోట్ల చెక్కును విడుదల చేశారు. రుణ, ప్రమాద బీమాల కింద రూ.44.80 కోట్లను అందజేశారు. తెలంగాణ సాంస్కృతిక సారథి రూపొందించిన 'ఓ మహిళ' అనే పాటను ఆవిష్కరించారు. అనంతరం పాటల రచయిత చరణ్‌కౌశిక్, గాయని మధుప్రియ తదితరులను సీఎం సత్కరించారు.

**రాగి లడ్డు బాగుంది: సీఎం**

సభ ప్రారంభానికి ముందు పరేడ్ మైదానంలో సెర్ప్, స్త్రీశిశు సంక్షేమ శాఖలు ఏర్పాటు చేసిన మహిళా సంఘాల ఉత్పత్తుల స్టాళ్లను సీఎం సందర్శించారు. ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్ వారు తయారు చేసిన రాగి లడ్డు రుచి చూసి బాగుందని ప్రశంసించారు. సంగారెడ్డి జిల్లాలో నిర్వహిస్తున్న మహిళా పెట్రోల్ బంకుల నమూనాను పరిశీలించారు. యోగా కేంద్రం ఏర్పాటు చేయాలని వారు కోరారు. అంగన్‌వాడీ కేంద్రం వద్ద చిన్నారులకు గులాబీలు ఇచ్చి వారితో ముచ్చటించారు.

**తరలివచ్చిన మహిళాశక్తి**
**కిక్కిరిసిన పరేడ్ మైదానం**

మహిళాశక్తి సభకు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్దఎత్తున తరలివచ్చారు. మధ్యాహ్నం నుంచే 1,380 బస్సుల్లో భారీగా చేరుకున్నారు. సాయంత్రం సభ ప్రారంభమయ్యే సమయానికి పరేడ్ మైదానం మొత్తం నిండిపోయింది. తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు ఆటపాటలతో అలరించారు. సాయంత్రం 6.10 గంటలకు మైదానం వద్దకు చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి... మొదట ఆర్టీసీ బస్సులను ప్రారంభించి, స్టాళ్ల వద్దకు వెళ్లారు. 45 నిమిషాలపాటు వాటిని తిలకించారు. తర్వాత వేదిక వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రికి బోనాలు, కొమ్ముకోయ, ఇతర కళారూపాలతో... కళాకారులు, మహిళలు ఆయనకు ఘనస్వాగతం కలిపారు. తర్వాత మంత్రులు సీతక్క, కొండా సురేఖలతో కలిసి ర్యాంపుపై నడుస్తూ అభివాదం చేశారు. ఈ సందర్భంగా ఆయన పలువురు మహిళలతో కరచాలనం చేస్తూ సెల్ఫీలు దిగారు. దాదాపు ఇరవై నిమిషాలపాటు సీఎం ప్రసంగం ఉత్సాహంగా సాగింది. ప్రసంగం చివరలో "కోటీశ్వరులు కావాలి అనుకునేవారు చేతులు ఎత్తండి" అంటూ వారిని సీఎం ఉత్సాహపరిచారు.

# కొత్తగా రెండు గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు

- మొదటి పేజి తరువాయి

సంబంధించి ప్రీ-ఫీజిబిలిటీని పరిశీలించేందుకు.. సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల నివేదిక (టీఈఎఫ్ఆర్) రూపొందించేందుకు కన్సల్టెంట్ల నియామకానికి ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ (ఏపీఏడీసీ) టెండర్లు పిలిచింది. ఆన్‌లైన్‌లో టెండర్ల దాఖలుకు ఈ నెల 21 వరకు గడువు ఇచ్చింది. ఈ నెల 24న సాంకేతిక బిడ్‌లు, 27న ఫైనాన్షియల్ బిడ్‌లు తెరవనుంది. అమరావతి అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు ఏ ప్రాంతం అనుకూలమో కూడా కన్సల్టెన్సీ సంస్థే సూచించాలని నిబంధనల్లో పేర్కొంది. శ్రీకాకుళం జిల్లాలో విమానాశ్రయాన్ని ఈశాన్య దిశలో.. శ్రీకాకుళం నగరానికి 70 కి.మీ. దూరంలో, సముద్ర తీరానికి సమీపంలో నిర్మించనున్నట్లు తెలిపింది. ప్రతిపాదిత విమానాశ్రయాల నిర్మాణం, నిర్వహణను ప్రభావితం చేసే సాంకేతిక, ఆర్థిక అంశాలను కన్సల్టెన్సీ సంస్థలు గుర్తించాలని పేర్కొంది. తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా విమానాశ్రయాల నిర్మాణానికి కాన్సెప్ట్ మాస్టర్‌ప్లాన్, ఫైనాన్షియల్ మోడల్, ప్రాజెక్ట్ స్ట్రక్చర్లను సిద్ధం చేయాలని.. పర్యావరణ, సామాజిక ప్రభావ అధ్యయనాలు నిర్వహించాలని సూచించింది. విమానాశ్రయం నిర్మాణానికి ఎంత ఖర్చవుతుంది, ఎన్ని దశల్లో చేపట్టాలి, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం, జాయింట్ వెంచర్ వంటి విధానాల్లో దేన్ని అనుసరించాలి తదితర ప్రతిపాదనలతోపాటు ఎంత ఆదాయం వస్తుంది వంటి అంచనాల్ని సిద్ధం చేయాలని స్పష్టం చేసింది.

**మార్కెట్ డిమాండ్‌పైనా సర్వే**

విమానాశ్రయాలున్న ప్రాంతాలను ఏవియేషన్ హబ్‌లుగా తీర్చిదిద్దేందుకు.. వైమానిక, రక్షణరంగ తయారీ పరిశ్రమల అభివృద్ధికి ఉన్న అవకాశాలపై కూడా కన్సల్టెన్సీ సంస్థలు అధ్యయనం చేయాలని ఏపీఏడీసీ తెలిపింది. భవిష్యత్తులో డిమాండ్ ఎలా ఉండబోతోంది, ఎయిర్ ట్రాఫిక్ వృద్ధి ఎలా ఉంటుందన్న అంశాలనూ శోధించాలంది. ప్రభుత్వం నుంచి ఆర్థిక, ఇతరత్రా ఎలాంటి ప్రోత్సాహకాలు ఉండాలో కూడా సూచించాలని తెలిపింది. విమానాశ్రయాలకు ప్రాంతీయ అనుసంధానత, భవిష్యత్తులో ప్రయాణికులు అవరోధాలు లేకుండా సులభంగా ఎయిర్‌పోర్టులకు చేరుకునేందుకు అభివృద్ధి చేయాల్సిన రవాణా మార్గాలపైనా కన్సల్టెన్సీ సంస్థలు నివేదిక ఇవ్వాలని సూచించింది.

**35 ఏళ్ల అవసరాలకు సరిపడా కాన్సెప్ట్ మాస్టర్‌ప్లాన్**

విమానాశ్రయాలకు సంబంధించి రాబోయే 35 ఏళ్ల ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కాన్సెప్ట్ మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని, రన్‌వేలు, ట్యాక్సీవేలు ఎన్ని ఉండాలి.. అవి ఎంత పొడవు ఉండాలి, ఎయిర్‌క్రాఫ్ట్ పార్కింగ్ స్టాండ్‌లు ఎన్ని అవసరం, ఎలాంటి విమానాలు నిలిపేందుకు ఏ తరహా స్టాండ్లు ఉండాలి, ప్యాసింజర్, కార్గో టెర్మినళ్లు ఎలా ఉండాలి వంటి అంశాలన్నీ మాస్టర్‌ప్లాన్‌లో ఉండాలని తెలిపింది. విమానాశ్రయాలకు ఇతరత్రా మార్గాల్లో ఆదాయం (నాన్ ఏవియేషన్ రెవెన్యూ) వచ్చేందుకు అవసరమైన నిర్మాణాలు చేపట్టేందుకు ఎంత భూమి అవసరం? తదితర సమస్త సమాచారాన్నీ కన్సల్టెన్సీ సంస్థలు తమ నివేదికల్లో పొందుపరచాలని ఏపీఏడీసీ పేర్కొంది.

# రాజకీయ వారసులను నిర్ణయించేది రాష్ట్ర ప్రజలే

- మొదటి పేజి తరువాయి

నన్ను నేను తెదేపా కార్యకర్తగానే చూసుకుంటా. కార్యకర్తలు, నాయకులు నేను సిద్ధమయ్యానని నమ్మితే అప్పుడు నేను సిద్ధంగా ఉంటాను. తమ నాయకుడెవరన్నదీ, రాజకీయ వారసులెవరన్నదీ ప్రజలే నిర్ణయించాలి తప్ప చంద్రబాబు కాదు. నేనెప్పుడూ రోడ్డులేని మార్గంలోనే నడిచాను. 1985 నుంచి ఒక్కసారి కూడా తెదేపా గెలవని నియోజకవర్గాన్ని ఎంచుకొని పోటీ చేశాను. 2019లో 5,300 ఓట్లతో ఓడిపోయినా అక్కడే ఉండి పోరాడి ఈసారి 91 వేల మెజారిటీతో గెలిచాను. మంత్రిగా చాలా కఠినమైన విద్యాశాఖను ఎంచుకున్నాను' అని చెప్పారు. శనివారం దిల్లీలో జరిగిన ఇండియాటుడే కాంక్లేవ్‌లో ప్రముఖ పాత్రికేయుడు రాజ్‌దీప్ సర్దేశాయ్.. పార్టీ, ప్రభుత్వం, వ్యక్తిగత జీవితంలో పలు అంశాలపై అడిగిన ప్రశ్నలకు లోకేశ్ సమాధానాలిచ్చారు.

**సర్టిఫికెట్ల జారీ సవాల్ అని అప్పుడే తెలిసింది**

ఒక బటన్ నొక్కితే ఆహారం, సరకులు, సినిమా టికెట్లు వస్తున్నప్పుడు ప్రభుత్వ సేవలు ఎందుకు రావని ప్రజలు పాదయాత్రలో వేసిన ప్రశ్నే ఇప్పుడు వాట్సప్ గవర్నెన్స్‌కు నాంది పలికింది. నేను పాదయాత్ర చేయకపోతే.. ప్రజలకు సర్టిఫికెట్ల జారీ ఇంత సవాల్‌గా ఉందని తెలుసుకోలేకపోయేవాణ్ని. ఒక వేదిక నుంచి 200కి పైగా సేవలు అందిస్తున్న అరుదైన ప్రభుత్వాల్లో మాది ఒకటి.

**చంద్రబాబే మా బలం**

కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై, తెలంగాణకు హైదరాబాద్ ఉంటే.. ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబే ప్రధాన బలం. 17వ కేబినెట్ సమావేశం ముగిసిన వెంటనే ఆయన ఫైళ్లు క్లియర్ చేయడానికి ఏ మంత్రి ఎంత సమయం తీసుకుంటున్నారో రికార్డు ముందుపెట్టారు. తర్వాత ప్రతి మంత్రీ వేగంగా ఫైళ్లు క్లియర్ చేస్తున్నారు.

**నైపుణ్యగణన పెద్ద సవాలే**

నైపుణ్య గణనతో పోలిస్తే కులగణనే సులువు. విభిన్న విభాగాల్లో ఉన్న నైపుణ్యాలను లెక్కించడం ఎలా అన్నది అతిపెద్ద సవాలని మంగళగిరిలో పైలట్ ప్రాజెక్టు ప్రారంభించిన తర్వాతే అర్థమైంది. దీన్ని మరింతగా తీర్చిదిద్ది, రాష్ట్రవ్యాప్తంగా అమలుచేస్తాం.

**వారి 'రాజకీయం'లోకి మేం వెళ్లదలచుకోలేదు..**

మొత్తం జనాభా నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలకు వ్యతిరేకంగా ప్రయోగించకూడదన్నది నా అభిప్రాయం. నియోజకవర్గాల పునర్విభజన సమయంలో ఇప్పుడున్న నిష్పత్తిని కొనసాగిస్తామని ఎన్డీయే ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు ఎన్నికలకు వెళ్తున్న రాష్ట్రాలు దీన్ని ఎన్నికల అంశంగా మార్చినందున అందులో మేం చేరాల్సిన అవసరం లేదు. ఏదైనా ఉంటే ఎన్డీయే భాగస్వామిగా ప్రభుత్వంతో చర్చించుకొని సమస్యలను పరిష్కరించుకుంటాం.

**రెడ్‌బుక్ వెనుక కారణాలను చూడాలి**

రెడ్‌బుక్ ఉంది. అయితే దాని వెనుక ఉన్న కారణాలను ప్రజలు అర్థం చేసుకోవాలి. స్టాన్‌ఫర్డ్ గ్రాడ్యుయేట్ అయిన నాపై గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ, హత్యాయత్నం సహా 23 తప్పుడు కేసులు పెట్టింది. చట్టాన్ని ఉల్లంఘించినవారు చట్టం వినిపించే సంగీతాన్ని వినాల్సిందే.

బలం లేదని సభకు రానంటే ఎలా?

శాసనసభలో చర్చలు జరగాలి, అభిప్రాయాలు పంచుకోవాలి. కానీ సంఖ్యాబలం లేదని సభకు రాకూడదని ప్రతిపక్షం నిర్ణయించుకోవడం చాలా దురదృష్టకరం. 10% సభ్యులున్నవారినే ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా గుర్తించాలన్నది నిబంధన. ఆ సంఖ్యాబలం లేని జగన్ ఇప్పుడు నిబంధనలు ఉల్లంఘించి తనకు హోదా కల్పించాలని ఆశించడం అన్యాయం.

**ప్రతిరోజూ మహిళా దినోత్సవమే**

చంద్రబాబు 90లలో హెరిటేజ్ డెయిరీని స్థాపించి విజయవంతంగా నడిపారు. రూ.4,500 కోట్ల పైగా విలువైన ఆ సంస్థను ఇప్పుడు నా భార్య బ్రాహ్మణి బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నారు. మరోవైపు కుమారుడి బాధ్యతలు, ఇంకోవైపు నా యోగక్షేమాలు చూసుకుంటున్నారు. అంతటి మనోబలం కలిగిన మహిళల కోసం ప్రతిరోజూ మహిళా దినోత్సవం చేసుకోవాలి.

**బహుళ భాషలు.. చాలా అవసరం**

భారత్‌లో భాషలను రుద్దడం సాధ్యమవుతుందని నేను నమ్మను. నేను కేంద్ర విద్యాశాఖ మంత్రిని కలిసినప్పుడు ఆయన మీ రాష్ట్రంలో బోధనాభాషగా తెలుగును ప్రోత్సహించాలని నాపై ఒత్తిడి చేశారు. ఎన్డీయే ప్రభుత్వం స్థానిక భాషలు, ముఖ్యంగా మాతృభాషపై ఎక్కువ దృష్టిసారిస్తోంది. చంద్రబాబు చెప్పినట్లు పిల్లలు తెలుగు, ఇంగ్లీష్, హిందీయే కాదు వీలైనన్ని ఎక్కువ భాషలు నేర్చుకోవాలి. నర్సులు, హోంకేర్ ఉద్యోగాలకు జపాన్, జర్మనీల్లో అత్యధిక అవకాశాలున్నాయి. అందుకే మా రాష్ట్రంలో నర్సులకు జపనీస్, జర్మన్ భాషలు నేర్పడంపై ఇటీవల ఎంఓయూ కుదుర్చుకున్నాం.

**మా డిప్యూటీ సీఎం కంటే జగన్‌కే ఎక్కువ భద్రత**

మా 9 నెలల పాలన చూడండి. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. వ్యవస్థ ముందడుగు వేస్తోంది. జగన్ ప్రభుత్వంలో మమ్మల్ని ఇంటినుంచి బయటికి కూడా రాకుండా గేటుకు తాడుకట్టి బంధించారు. మేం దాన్ని అనుసరిస్తే ఆయన రాష్ట్రమంతా స్వేచ్ఛగా తిరగగలిగేవారా? మా ఉపముఖ్యమంత్రి కంటే జగన్‌కే ఎక్కువ భద్రత కల్పిస్తున్నప్పుడు ప్రతీకార రాజకీయాలకు తావెక్కడిది?

**ఆ క్షణమే ప్రజాసేవకు పునరంకితమయ్యాం**

చంద్రబాబు అరెస్టయినప్పుడు.. విలువలతో బతికిన నాయకుణ్ని జైలుకు పంపారు, అయినా మనం ఇంకా ఎందుకు పనిచేస్తున్నామని నా భార్య ప్రశ్నించింది. అదేరోజు సాయంత్రం హైదరాబాద్‌లో 45 వేల మంది ఐటీ నిపుణులు స్వచ్ఛందంగా తరలివచ్చి, చంద్రబాబుకు సంఘీభావం తెలిపారు. ఆ క్షణమే మేం ప్రజాసేవకు పునరంకితం కావాలని కృతనిశ్చయానికి వచ్చాం.

# టన్నెల్ చివర్లో సహాయ సిబ్బందికీ ముప్పు

ఎస్‌ఎల్‌బీసీ సొరంగం చివరి భాగంలో రెస్క్యూ సిబ్బందికి సైతం ప్రమాదం జరిగే పరిస్థితులు ఉన్నందున ఆదివారం నుంచి చేపట్టనున్న సహాయ చర్యల్లో రోబోలను వినియోగించనున్నట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న పనుల పురోగతిని అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణతో కలిసి ఆయన శనివారం తెలుసుకున్నారు. సొరంగంలో కొంతదూరం వరకు వెళ్లి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక కార్యదర్శి అర్వింద్‌కుమార్, నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్, సహాయ బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. టీబీఎం నమూనా వద్ద బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) సీనియర్ అధికారి కర్నల్ పరీక్షిత్ మెహ్రా టన్నెల్‌లో పరిస్థితిని వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... "సహాయ చర్యల్లో భారత సైన్యం పూర్తిస్థాయిలో నిమగ్నమైంది. ఎన్‌జీఆర్ఐ, కేరళ జాగిలాల బృందం, ర్యాట్ మైనర్స్, రోబోటిక్ రంగాల నిపుణులు లోపల పరిస్థితిని పరిశీలిస్తున్నారు. టన్నెల్‌లో అవాంతరాలను, ఇబ్బందులను తొలగించుకుంటూ ముందుకు సాగుతున్నారు. కేరళ నుంచి వచ్చిన జాగిలాలు మూడు అనుమానిత ప్రాంతాలను గుర్తించారు. మరో రెండు రోజుల్లో ఫలితం వచ్చే అవకాశముంది. ఈ నెల 11న హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో సమీక్ష ఉంటుంది. అనంతరం మరోసారి టన్నెల్‌ను సందర్శిస్తా. సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిపై పూర్తిస్థాయిలో స్పష్టత వస్తే బాధిత కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నాం. సహాయ చర్యల్లో పాల్గొంటున్న అధికారులకు, కార్మికులకు సైతం ప్రభుత్వం అండగా ఉంటుంది" అని భరోసా ఇచ్చారు. ఎన్డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ హర్షిత్, ఎస్పీ రఘునాథ్ వైభవ్ గైక్వాడ్, రైల్వే, హైడ్రా తదితర బృందాల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా ఒక్క పార్లమెంటు స్థానం తగ్గదు

నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణపై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినప్పటికీ ఒక్క పార్లమెంటు స్థానం కూడా తగ్గదని స్పష్టం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నియోజకవర్గాల పునర్విభజనపై అసంబద్ధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

హిందీ భాషను ఎవరి పైనా బలవంతంగా రుద్దడం లేదని స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారం చేయవద్దని హితవు పలికారు.

హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రీజినల్ రింగ్ రోడ్డు గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించినట్లు చెప్పారు. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని ఆయన అన్నారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. పార్లమెంటు సమావేశాల అనంతరం ఈ పది జాతీయ రహదారులను ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ రహదారుల ప్రారంభోత్సవానికి గడ్కరీ రానున్నారని చెప్పారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం విషయమై కూడా గడ్కరీతో చర్చించామని, భూసేకరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 50 శాతం వ్యయాన్ని భరిస్తుందని అన్నారు. ఫ్లై ఓవర్ల కింద భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాలని అన్నారు. అప్పుడే రోడ్డు వేయడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు.

ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తి కాకపోవడంతో అంబర్‌పేట ఫ్లైఓవర్ కింది భాగం పూర్తి కాలేదని వెల్లడించారు. జనగాం - దుద్దెడ మార్గంలో రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేస్తే త్వరగా రోడ్డు పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ఖమ్మం - విజయవాడ మధ్య వెంకటాయపల్లి నుండి బ్రాహ్మణపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ తమకు చెప్పాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు.రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది నుంచి ఉత్పత్తి ప్రారంభం కానుందని చెప్పారు.

## రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ ఏకం కావాలి

- మొదటి పేజి తరువాయి

ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా హాజరయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు గైర్హాజరయ్యారు. కేంద్రం వద్ద పెండింగులో ఉన్న బిల్లులపై ఈ సమావేశంలో చర్చించారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌ని భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆయా నియోజకవర్గాల్లో ఇప్పటికే ఖరారైన కార్యక్రమాలు ఉండటంతో తాము రాలేమని కిషన్ రెడ్డి లేఖ ద్వారా సమాచారం ఇచ్చారు. మల్లు భట్టి విక్రమార్క ఎంపీలందరికీ నిన్ననే ఆహ్వానం పంపించారు.

## ఫాల్కన్ హైడ్రామా 12 గంటలు!..
## శంషాబాద్ లో రూ. 14 కోట్ల చార్టర్డ్ ఫ్లైట్ సీజ్

మల్టీ లెవల్ మార్కెటింగ్ స్కీముల పేరుతో రూ. 1,700 కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేసిన ఫాల్కన్ సంస్థ కేసులో ఈడీ దూకుడు పెంచింది. అర్ధరాత్రి దుబాయ్ నుంచి హైదరాబాద్ వచ్చిన ఫ్లైట్‌ను ఈడీ సీజ్ చేసింది. 12 గంటల పాటు ఈ హైడ్రామా కొనసాగింది. ఈడీ అధికారులు ఫ్లైట్‌ను చుట్టుముట్టి అందులో ఉన్న వాళ్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ స్కాం కేసు నిందితుడు అమర్ దీప్ రూ. 14 కోట్లు వెచ్చించి చార్టెడ్ ఫ్లైట్ కొనుగోలు చేశాడు. అదే ఫ్లైట్‌లో దుబాయ్ కి పారిపోయినట్లు తెలుస్తోంది. 15 రోజుల క్రితం దుబాయ్ కి పారిపోయిన అమర్ దీప్.. ఫ్లైట్‌ను తిరిగి హైదరాబాద్‌కు పంపారు. ఈ ఫ్లైట్ మెడికల్ ఎమర్జెన్సీ పేరుతో శంషాబాద్ విమానాశ్రయంలో నిన్న అర్ధరాత్రి సమయంలో ల్యాండ్ అయింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అమరదీప్ దుబాయ్ లో ఉన్నట్టు భావిస్తున్న ఈడీ అధికారులు ఇది వరకే లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు.

**ఏమిటీ స్కాం**

అధిక లాభాల ఆశ చూపి రూ. 1,700 కోట్లను ఫాల్కన్ కంపెనీ వసూలు చేసింది. ప్రజల నుంచి సేకరించిన డబ్బులను అంతర్జాతీయ సంస్థల్లో పెట్టి లాభాలను పంచుతామంటూ ప్రచారం చేసింది. ఇది నమ్మిన ప్రజలు కోట్లాది రూపాయలు డిపాజిట్ చేశారు. ప్రజల నుంచి వసూలు చేసిన డబ్బులతోనే కీలక సూత్రధారి అమర్‌దీప్ కుమార్ చార్టర్డ్ ఫ్లైట్ కొనుగోలు చేశాడు. డబ్బులు తిరిగి రాకపోవడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో బాధితులకు రూ. 850 కోట్లను తిరిగి చెల్లించారు. మిగతా డబ్బులు ఇవ్వలేదు. సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేయడంతో అమర్‌దీప్‌తో పాటు 10 మంది పరారయ్యారు. విదేశాల్లో ఎంజాయ్ చేసుకునేందుకు చార్టర్డ్ ఫ్లైట్‌ను కొనుగోలు చేసుకున్నాడు. ఫాల్కన్ సీఈవో, సీవోవో కుటుంబాలతో కలిసి అమర్‌దీప్ ఎస్కేప్ అయ్యాడు. మరోవైపు అమర్‌దీప్‌తో పాటు 15 మందిపై సైబరాబాద్ పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. అమర్ దీప్ ను దుబాయ్ నుంచి రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## ముగిసిన రంగన్న మృతదేహానికి రీపోస్టుమార్టం

వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న కొన్నిరోజుల కిందట మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే, పోలీసు దెబ్బల వల్లే రంగన్న మరణించాడంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, రంగన్న భార్య కూడా భర్త మృతిపై అనుమానాలు వ్యక్తం చేయడంతో ఆయన మృతదేహానికి రీపోస్టుమార్టం చేశారు. పులివెందులలో రంగన్న మృతదేహానికి 4 గంటల పాటు రీ పోస్టుమార్టం నిర్వహించారు. ఫోరెన్సిక్ నిపుణులు రంగన్న మృతదేహం నుంచి పలు అవయవాలు సేకరించారు. ఆ అవయవాలను భద్రపరిచి పరీక్షల కోసం తరలించారు. సిట్ , రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో వైద్యులు ఈ రీ పోస్టుమార్టం ప్రక్రియను నిర్వహించారు.

వివేకా హత్య కేసులో అత్యంత కీలక సాక్షి కావడంతో రంగన్న మృతి చెందగానే తొలుత ఓసారి పోస్టుమార్టం నిర్వహించారు. అందులో ఏమీ తేలలేదు. కానీ, ప్రభుత్వ పెద్దలు సైతం అనుమానాలు వ్యక్తం చేస్తుండడంతో రీ పోస్టుమార్టం చేయాలని ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలు ఇచ్చారు.

## ఏఎన్ యూ బీఎడ్ ప్రశ్నాపత్నం లీక్...
## పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు

:ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో నిర్వహిస్తున్న బీఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షల్లో నిన్న ప్రశ్నాపత్రం లీక్ కావడం తెలిసిందే. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రాస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్ మెంట్పరీక్ష జరగాల్సి ఉండగా... పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పేపర్ బయటికొచ్చింది. దీనిపై విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే స్పందించి, పరీక్షను రద్దు చేశారు.

కాగా, ఈ పేపర్ లీక్ వ్యవహారంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పేపర్ లీక్ తో సంబంధం ఉందని భావిస్తున్న ముగ్గురు నిందితులును అదుపులోకి తీసుకున్నారు. వీరు ముగ్గురు ఒడిశాకు చెందినవారిగా గుర్తించారు.

# నిధులతో గ్రామలు అభివృద్ధి

● మండల అధ్యక్షుడు నవీన్



మార్చ్ 08 ( సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామంలో దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో వారి ఆదేశాల మేరకు 15 లక్షల నిధులతో" సీసీ రోడ్ పనినీ ప్రారంభించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెగరి రమేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగమ్మ గోపాల్ రెడ్డి, గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ తోట రమేష్ గుప్త,శ్రీకాంత్ రెడ్డి, సీసీ రోడ్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్,నర్సింలు ,ప్రభాకర్,బాలరాజు, తదితరులు పాల్గొన్నారు

# మహిళ సఫాయి కార్మికులను సన్మణించిన మాజీ ఎంపీపీ శ్రీనివాస్





మార్చ్ 08 ( సీ కే న్యూస్) చేగుంట : చేగుంట మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చేగుంట లో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ మహిళ కార్మికులకు మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ కుటుంబ సమేతంగా శాలువతో సన్మానించి చీరలు పంపిణీ చేశారు, వారు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలను గౌరవిస్తు వారితో బాధ్యతగా మాట్లాడాలి ,పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తున్నారు అందుకు మహిళల పట్ల ఆసక్తి చూపాలని వారు సూచించారు,దేశం కోసం పోరాడిన మహిళలు మహనీయులుగా నిలుస్తున్నారు అని అన్నారు,ఈ కార్యక్రమం లో చేగుంట మండల్ మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ వారి సతీమణి లింగం, షాదుల్లా, సఫాయి మహిళలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్ టి సి బస్సు స్టాండ్ నందు ఘనంగా మహిళా దినోత్సవం.






సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 08, జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భద్రాచలం ఆర్ టీ సీ డిపో నందు మహిళా కండక్టర్ లు మరియు మహిళా ప్రయాణికులు ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు ముప్పై మంది మహిళా సిబ్బంది మరియు మహిళా ప్రయాణికులు ఉల్లాసంగా ఉత్సాహం గా ఆటపాటలలో పాల్గొన్నారు. చీఫ్ గెస్ట్ గా విచ్చేసిన ఎస్ ఐ విజయలక్ష్మి ని సన్మానించారు. ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ తిరుపతి సీ ఐ గౌతమీ, వీర వెంకన్న మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ లో అంతర్జాతీయ మహిళా వేడుకలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 08,భద్రాచలం లోని జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధమ శ్రేణి న్యాయమూర్తి వి. శివ నాయక్ భద్రాచలం బార్ అసోసియేషన్ మహిళా న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రాముఖ్యత వివరించారు. అనంతరం మహిళా న్యాయ వాదులను, కోర్ట్ లో పని చేస్తున్న మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాసాచారి, వైస్ ప్రెసిడెంట్ ఎం. వి. రమ, సీనియర్ న్యాయవాదులు ఎం. వి. ప్రసాద్, కొడాలి శ్రీనివాసన్, పామరాజు తిరుమల రావు, పేరాల వెంకటేశ్వర్లు, నవీన్, బండారు రమేష్, సతీష్, సంతోష్, ఇసంపల్లి శ్రీనివాస్, మహిళా న్యాయవాదులు అరుణ శ్రీ, లలిత, విద్యాదరి, నర్మద, తరుణి, మాదవి, కవిత,సౌజన్య, రమాదేవి , సంధ్య, కోర్ట్ సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి ప్రధాన యాగశాలను పరిశీలిస్తున్న స్వామీజీ, కమిటీ సభ్యులు.

● గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.



సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 08, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం ఉష్ణ గుండాల సమీపంలో మార్చి 12 నుంచి 23 వరకు శ్రీ అష్టలక్ష్మి యాగం నిర్వహించే అమ్మవారి ఆశ్రమంలో నిర్మిస్తున్న ప్రధాన యాగశాలను, శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకాచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ మరియు కమిటీ సభ్యులు, నక్కా భాస్కరరావు, గాదె మాధవరెడ్డి, గొంగడి వెంకటరామిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ, ఈ నెల 12 నుంచి 23 వరకు జరిగే శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి యాగం కార్యక్రమాలను, ప్రజల్లోకి విస్తృత స్థాయిలో తీసుకెళ్లాలని కమిటీ సభ్యులకు సూచించారు. సుమారుగా 50 మంది వేద పండితులతో ప్రతిరోజు నిర్వహించే యాగ కార్యక్రమాలలో ప్రజలందరూ కూడా దంపతులుగా వచ్చి ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని సూచించారు. అంతేకాకుండా వచ్చిన భక్తులకు అన్నదాన వసతి కార్యక్రమం కూడా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకా చార్యులు పీతాంబరం రఘునాథచార్యులు , నక్కా భాస్కరరావు ( రిటైర్డ్ డి ఈ పంచాయతీ రాజ్ ) గాదె మాధవరెడ్డి ( పట్టణ సంఘ సేవకుడు ) గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "కాటికాపరి"ని సన్మానించిన యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్...!!



**- మహిళా దినోత్సవం సందర్భంగా "ఆడబిడ్డకు" ప్రత్యేక గుర్తింపు.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 08,భద్రాచలంలో స్మశానవాటిక పరిధిలో గత కొన్నేళ్లుగా మృత్యువాతపడిన అనాధ శవాలకు కాటికాపరిగా విధులు నిర్వహిస్తూ...సమాజంలో ఉక్కుమహిళగా సామాజికభాధ్యతతో కూడిన ఈ వృత్తినే తన జీవనగమనంగా భావిస్తూ, ఎంతో మంది అనాధలు, అభాగ్యుల శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తూ సమాజనికే ఓ మేలుకొలుపులా నారీమణి సాహసాలను ప్రతిబింభించేలా కాటికాపరి వృత్తి నిర్వహిస్తున్న "ధీరవణిత ముత్యాల అరుణ"లి అనే ఆడబిడ్డను నేటి మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె ధైర్యాన్ని, అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఆత్మీయంగా సన్మానించిన "భద్రాచలం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు " ఎడారి ప్రదీప్ కుమార్" మరియు టౌన్ వైస్ ప్రెసిడెంట్ మణి...!

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



పలమనేరు నియోజకవర్గం, మార్చి 8, సి కె న్యూస్. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని, పలమనేరు గంగమ్మ గుడి వీధిలో గల, శ్రీ వెంకటేశ్వర ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు, వాసవి వనితా క్లబ్ వారిచే మహిళా దినోత్సవ నిర్వహణ.

వాసవి వనిత క్లబ్ పలమనేరులో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ...ఉంటుంది. ఈరోజు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, పలమనేరులోని, అన్ని రంగాలలో విశిష్ట సేవలు అందించిన, అందిస్తున్న, మహిళా మణులకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో, గృహిణులతో పాటు, వివిధ రకాల ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న, నలుగురు మహిళలకు సన్మానం చేయడం జరిగింది.

ఎన్నో గవర్నమెంట్ హాస్పిటల్స్ లో డాక్టర్ గా, సూపరిండెంట్ గా బాధ్యతలు నిర్వహించి, గైనకాలజీ విభాగంలో తనదైన ముద్ర వేసిన వీణా కుమారి గారిని,

పలమనేర్ ఏరియా హాస్పిటల్ చిన్నపిల్లల డాక్టర్ మరియు సూపరిండెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న కే మమతా రాణి గారిని, వందనా మేడం అంటే తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు యూనివర్సల్ స్కూల్లో 25 సంవత్సరాలుగా టీచర్గా బాధ్యతలు నిర్వహిస్తూ... సాయంకాలం పూట ట్యూషన్ నిర్వహిస్తూ...వేల విద్యార్థులను తీర్చిదిద్దిన వందనా మేడం గారిని,

పలమనేర్ శివాలయం ఈవో కమలాకర్ గారి సతీమణి ,గృహిణి లీలావతి గారిని,

పలమనేరు వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు రమ్య హరీష్ మరియు సెక్రెటరీ విజయ ప్రసాద్ ట్రెజరర్ లక్ష్మీరాజు, ఆర్ మాధవి బాలాజీ గారు కార్యక్రమాన్ని నిర్వహించగా ...

అతిథులకు షాలువ కప్పి మెమెంటో ఇచ్చి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో, వనితలకు అగ్నితో పని లేకుండా ,పౌష్టికాహారాన్ని అత్యంత రుచిగా తయారు చేసిన రేవంత్ బద్రి గారికి మొదటి బహుమతి.ప్రేమా కుందానం రెండవ బహుమతి, శ్వేత కుందానం మూడో బహుమతి సాధించగా....వారికి క్లబ్ సభ్యులచే బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో, అతిథులు మహిళా దినోత్సవ వైశిష్ట్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా వాసవి వనిత క్లబ్ వారిచే నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో, వనితా క్లబ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## పెద్దమ్మగుడిలో ఈ నెల 10వ తేదీన ఆలయంలో కానుకల హుండీల లెక్కింపు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 08,పాల్వంచ మండలం, కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో శ్రీ అమ్మవారికి (24-10-2024 నుండి 09-03-2025 వరకు) భక్తులు మొక్కుబడిగా సమర్పించిన కానుకల హుండీలను రేపు అనగా తేది: 10-03-2025, సోమవారం రోజున ఉదయం 8.00 గంటల నుండి దేవాలయం ఆవరణలో విప్పి లెక్కింపు చేయుటకు నిర్ణయించడమైనది.

## మహిళా దినోత్సవం సందర్భంగా వంట మనిషికి చిరు సన్మానం



పలమనేరు నియోజకవర్గం, పలమనేరు మండలం మార్చి 8 సీకే న్యూస్ : మహిళా దినోత్సవం సందర్భంగా, పలమనేరు లక్ష్మీ నగర్ కాలనీలో ఉన్న గర్ల్స్ హాస్టల్ నందు, ఈరోజు, పలమనేరు సామాజిక సేవా కార్యకర్త మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ సెక్రెటరీ,మధు మోహన్ రావు అక్కడ వంట పని చేస్తున్న సరసమ్మకు చిరు సత్కారాన్ని చేశారు

ఈ సందర్భంగా మధుమోహన్రావు మాట్లాడుతూ,..,.సరసమ్మ ఎన్నో ఏళ్లుగా ఈ హాస్టల్ నందు పిల్లలకు వంట చేసి పెడుతున్నదని, మహిళా దినోత్సవం సందర్భంగా, ఆమెను గుర్తించి, ఆమెకు చిరు సత్కారం చేయడం ఆనందాన్ని ఇస్తున్నదని, ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో, సన్మాన గ్రహీత సరసమ్మ, హాస్టల్ విద్యార్థులు మరియు సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసిన, అగాపే ట్రస్ట్



మార్చ్ 07 ( సి.కె న్యూస్) చేగుంట :మెదక్ జిల్లా చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలోని గుండమైన చంద్రం లక్ష్మి నిరుపేద కుటుంబానికి చెందిన, చంద్రం తల్లి మరణించగా అ నిరుపేద కుటుంబానికి ఆగాపే ట్రస్ట్ పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందజేయడం జరిగింది ఇటువంటి నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి అండగా ఉండడమే ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో, నర్రా నవీన్, కుమార్ రాగి, ప్రభు, జుర్రుస్వామి, నర్రా నరేష్, చౌదరి శ్రీనివాస్, గుండమైన రాజు, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి....!




- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2025-26 విద్యా సంవత్సరాని కి ప్రవేశాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 08,**పాల్వంచ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటామస్) లో 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కొరకు ప్రచార వాల్ పోస్టర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటామస్ గుర్తింపుతో మంచి ఫలితాలను సాధిస్తుందని అన్నారు. అనుభవం గల డాక్టరేట్ పొందిన ప్రొఫెసర్ల సాధ్యంలో మంచి ఫలితాల ను సాధిస్తుందని తెలిపారు. విశాలమైన క్రీడా మైదానం అన్ని వసతులతో లేబరేటరీ విశాలమైన తరగతి గదులు లైబ్రరీ తదితర అవకాశాల తో విద్యనందిస్తున్నాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిగ్రీ విద్య కోసం సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లకుండా జిల్లాలోని ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను సద్వినియోగం చేసుకొని ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి పద్మ మరియు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి అకాడమిక్ కోఆర్డినేటర్ డి రమేష్ డాక్టర్ వేముల కామేశ్వరరావు కళాశాల ఇంచార్జ్ పిడి పొట్లపువ్వ శ్రీనివాసరావు డాక్టర్ ఎన్ శ్రీదేవి విమల దీపిక హారిక మరియు ఇతర అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జయహో మాదిగ జై జై దండోరా



**మార్చ్ 08 ( సి కే న్యూస్) చేగుంట :**మెదక్ జిల్లా చేగుంట మండల్ హెడ్ క్వార్టర్స్ లో ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన చేయడం జరిగింది. ఏబిసిడి వరికరణ అమలు చేసే విషయంలో కొన్ని అవకతవకలు జరుగుతున్నాయి అవి సరైన మార్గంలో సవరణలు చేసి మాకు 11% శాతం మాదిగలకు వచ్చే విధంగా వర్గీకరణ జరగాలని అందులోనే నాలుగు గ్రూపులుగా ఏబిసిడిగా వర్గీకరణ చేయాలని మాదిగలకు రెండు మంత్రి పదవులు రావాలని డిమాండ్తో ఈరోజు ప్రభుత్వం మీద నిరసన తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, మద్దూరు కృష్ణ, మాదిగ రాష్ట్ర నాయకులు, భక్త సాయిబాబా, మండల కోశాధికారి కొలుపుల రామస్వామి, మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు లీల రాములు, మాదిగ మండల ఉపాధ్యక్షులు మాందాపురం చిన్న ఎల్లం, మండల్ కార్యదర్శి సిలిమామిడి గ్రామకం, అధ్యక్షులు వీర పట్నం, వెల్దాం సంజీవులు, కర్రె మల్లేశం, కన్యారం తదితరులు పాల్గొనడం జరిగింది

## ఘనంగా ఊరికిటి గణేశ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు




**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 08 :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే, వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ఉత్తమ మహిళలను ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖ దక్షిణ నియోజకవర్గంలో విశాఖ సౌత్ టిడిపి ఇన్చార్జ్ సీత%శీ%రాజు సుధాకర్ ఆదేశాల మేరకు..విశాఖ దక్షిణ నియోజకవర్గం 29వ వార్డులో స్థానిక తెలుగు దేశం పార్టీ వార్డు ప్రెసిడెంట్ ఉరికిటి గణేష్ ఆధ్వర్యం లో మహిళా దినోత్సవ వేడుకలు కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి
ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరికిటి గణేష్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.తదనంతరం తెలుగుదేశం మహిళ సీనియర్ కార్యకర్తలకు, స్థానిక మహిళలకు, స్థానిక చిరువ్యాపార మహిళలకు చీరలు ఇచ్చి, శాలువా కప్పి సన్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, తెలుగు దేశం పార్టీ నాయకులు, వార్డు క్లస్టర్ ఇన్చార్జి రావి. వెంకటేశ్వర్లు, వార్డు జనరల్ సెక్రటరీ రాయన బంగార్రాజు మరియు పెద్ద ఎత్తున మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి కార్యకర్తలపై తప్పుడు కేసులు

- గుడివాడ వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తను అరెస్టు చేసిన వన్ టౌన్ పోలీసులు
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లిని సంప్రదించిన కార్యకర్త కుటుంబ సభ్యులు
- విశాఖ దక్షిణ వైసిపి నాయకులను అప్రమత్తం చేసిన వాసుపల్లి
- అరెస్ట్ అయిన కార్యకర్తను విడిపించిన వాసుపల్లి




**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 08 :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి నాయకుల పై కార్యకర్తలపై అలాగే సోషల్ మీడియా కార్యకర్తలపై దాడులు పెరిగిపోయావని విశాఖ దక్షిణ నియోజకవర్గం వైసిపి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆరోపించారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి మీద దృష్టి కేంద్రీకరించకుండా వైసిపి కేడర్ను టార్గెట్ చేయడం ప్రారంభించిందని దుయ్యబట్టారు.ఇప్పటికే పలువురు నాయకుల పైన కార్యకర్తల పైన సోషల్ మీడియా కార్యకర్తల పైన తప్పుడు కేసులు బనాయించి అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు.
ఈ క్రమంలోనే గుడివాడ నియోజకవర్గం సంబంధించిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త శ్యామ్ సుందర్ అనే యువకుడును విశాఖ వన్ టౌన్ పోలీసులు తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేశారని ఆరోపించారు.శ్యామ్ సుందర్ కుటుంబ సభ్యులు పరిస్థితిని తెలుసుకొని వారికి పార్టీ అండగా నిలబడాలని భావించి వెంటనే అతనికి షూరిటీ ఇప్పించి 41 నోటీసు ద్వారా తక్షణమే విడిపించడం జరిగిందన్నారు.
అప్రమత్తమైన వైసీపీ క్యాడర్..
గుడివాడ నియోజకవర్గానికి సంబంధించి వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త శ్యాంసుందర్ విశాఖ వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేయడంపై స్పందించిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వెంటనే నియోజకవర్గ వైసీపీ నాయకులను అప్రమత్తం చేసి తక్షణమే పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లవలసిందిగా చెప్పడం జరిగింది.వైసీపీ బీసీ అధ్యక్షులు సనపల రవీంద్ర భారత్, 29వ వార్డు అధ్యక్షులు పీతల వాసు, 33 వ వార్డు అధ్యక్షులు ముత్తా బత్తుల రమేష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తాడి రవితేజ, నియోజకవర్గ సోషల్ మీడియా ప్రెసిడెంట్ బేవర మహేష్, కంటుముచ్చు సాగర్, కల్చరల్ వింగ్ అధ్యక్షుడు సూర్య, సోషల్ మీడియా ఆక్టివేట్ గోపిరాజు వంక తదితరులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి అక్కడ సీఐతో మాట్లాడి షిరిడి ఇప్పించి 41 నోటీసు ద్వారా శ్యామ్ సుందర్ ను విడిపించడం జరిగింది.
ఈ సందర్భంగా శ్యామ్ సుందర్ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు అలాగే నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పండగ ఖర్చులకు రూ.5 వేలు ఆర్థిక సాయం



**మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి దాతృత్వం పై ప్రశంసలు**

**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 08 :** సేవ చేయడంలో ముందుండే మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ 35 వార్డుల నేతల ఆధ్వర్యంలో ఇరువురికి పండుగ ఖర్చులకు ఐదు వేలు ఆర్థిక సాయం అందించారు. ఆసీలమెట్ట కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులకు రూ. 5 వేలు రూపాయలు నగదును స్వయంగా వాసుపల్లి గణేష్ కుమార్ అందజేశారు. కుల మతాలకు అతీతంగా, ప్రజాసేవే పరమావధిగా సాయం అంటే తన వద్దకు వచ్చే వారికి సొంత నిధులతో చేయూతనందిస్తున్నారు. వాసుపల్లి గణేష్ కుమార్ సేవా కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. అధికారంలో లేకున్నా తన ప్రజలకు అండగా నిలబడాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తున్న వాసుపల్లి గణేష్ కుమార్ చేస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి విశాఖ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్, జిల్లా కార్యదర్శి ఆది విష్ణు రెడ్డి, సౌత్ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు సువార్త రాజు, ఎర్రినమ్మ తల్లి గుడి చైర్మన్ లండ రమణ, 34వ వార్డ్ అధ్యక్షులు అలుపన కనకా రెడ్డి ,లింగం శ్రీను, అరుగుల రాజు, బోర శ్రీనివాస్ రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 08,**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం అంబేద్కర్ సెంటర్లో గ్రామపంచాయతీ కార్మికురాలు సుజాతకు బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కావూరి సీతా మహాలక్ష్మి, బిఆర్ఎస్ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏలూరి ప్రియాంకలకు బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శాలువాల తో ఘనంగా సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్,కోకన్వీనర్ రేపాక పూర్ణ చందర్రావు, సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్, కొల్లం జయ ప్రేమ్ కుమార్, బత్తుల నరసింహులు, గుంజ ఏడుకొండలు, రాజుదేవర నాగరాజు, అంబటి కర్ర కృష్ణ,కాపుల సూరిబాబు. దానియేలు ప్రదీప్,సతీష్, తన్నీరు సుబ్బారావు, అయినాలారామకృష్ణ,గోసుల శ్రీనివాసు, కొల్లిపాక శివ, గణేష్, రవి కిరణ్, తదితరులు ఉన్నారు

# మహిళను మహిళగా గుర్తించినప్పుడే నిజమైన మహిళా సాధికారికత.

జేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 08,**
భద్రాచలం పట్టణంలోని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజంలో వివిధ వృత్తులలో రాణిస్తూ కుటుంబాన్ని కూడా తీర్చిదిద్దుతున్న మహిళా మణులను ఘనంగా సన్మానించారు. వీరిలో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఈవో రమాదేవి, టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, జయ భారతి హాస్పిటల్ డాక్టర్ జయ భారతి, ఎంతోమంది అనాధలను చేరదీసి ఆశ్రయం కల్పిస్తున్న సరోజిని వృద్ధాశ్రమం వ్యవస్థాపకురాలు సరోజిని, భద్రాచలం సారపాక చుట్టుపక్కల వారికి ఎంతోమంది పిల్లలకు క్లాసికల్ మ్యూజిక్ నేర్పిస్తున్నటువంటి వెంపటి శ్యామల టీచర్ వీరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జేడి ఫౌండేషన్ కోఆర్డినేటర్ హన్సి సభ్యులు కడాలి నాగరాజు, యూసఫ్ మియా, కుమారి శర్వాణి పాల్గొన్నారు.

# కొత్త గూడెం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో మహిళా దినోత్సవం వేడుకలు..

- మహిళలను గౌరవించాలి.
- కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 08,**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు కొత్త గూడెం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన డిఎస్పి అబ్దుల్ రహమాన్ .ఈ సందర్భంగా అబ్దుల్ రహమాన్ డిఎస్పి మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళా పోలీస్ సిబ్బందికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి వారిని గౌరవంతో సన్మానించి, జిల్లా పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలిపామని అన్నారు. అలాగే మహిళలు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నాం అన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని అన్నారు. సమాజం అభివృద్ధి చెందుతుంది, పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు, అక్కడక్కడ మహిళలు కొన్ని రకాల వేధింపులకు గురవుతున్నారని, దీనిపై కేసులు నమోదౌతున్నాయని తెలిపారు. సృష్టి కి మహిళా మూలకారణం అలాంటి మహిళలను ఎల్లప్పుడూ గౌరవించి సముచిత స్థానం కల్పించాలని అన్నారు. పురుషులు అహంకార ధోరణికి పోకుండా మహిళను, ఇల్లాలుని అర్థం చేసుకుని మెలగాలని కోరారు. ఈ కార్యక్రమం నందు కొత్తగూడెం 1 టౌన్, 2 టౌన్ ,3 టౌన్ , చుంచుపల్లి సిఐలు. చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, జూలూరుపాడు, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ ఎస్ఐలు వారి సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలియపరిచినారు.

# శ్రీ స్వామి వివేకానంద గోశాలలో ఆవు దూడ సురభి పుట్టినరోజు వేడుకలు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 08 :** శ్రీ స్వామి వివేకానంద గోశాలలో ఉన్న గోమాత లక్ష్మి కి పుట్టిన మొదటి సంతానం ఆవు దూడ సురభి రెండవ పుట్టినరోజు వేడుకలను వివేకానంద సంస్థ సభ్యులు ఘనంగా జరిపారు. ముందుగా గోమాత లక్ష్మీదేవికి, ఆవు దూడ సురభికి పసుపు కుంకుమలతో పూజలు చేసి, హారతి ఇచ్చారు. అనంతరం ముత్తయిదువులకు తాంబూలాలను అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ మహిళా సభ్యులు ఉమాదేవి, కనకమహాలక్ష్మి మరియు ప్రజలు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ అధిక స్థానాలను కైవసం చేసుకుంటుంది .

**బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ సంఘం గ్రామం .**



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 8.మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీల ఎన్నికల్లో గెలిపించిన యువత ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విజయం యువత , ఉపాధ్యాయుల విజయంగా అభివర్ణించారు. మోడీ పై రాష్ట్ర ప్రజల విశ్వాసం అలానే ఉన్నదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని , కాంగ్రెస్ పార్టీ నీ నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఎమ్మెల్సీ ఎన్నికలతో సుస్పష్టమైందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం తో కాంగ్రెస్ కంగు తిన్నదని, కాంగ్రెస్ చెప్పే మాయ మాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరని, ఆరు గ్యారెంటీల అమలుపై కాంగ్రెస్ పార్టీ విఫలమైందని,మీడియా ద్వారా మాట్లాడినారు.


## సమిష్టి ఉద్యమాలతోనే మహిళా చట్టాలు, హక్కులు కాపాడుకోవాలి.

- సముచిత స్థానం కోసం మహిళాలోకం ఉద్యమించాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం.
- వివిధరంగాల్లో సేవలందిస్తున్న మహిళా ప్రముఖులకు ఘన సన్మానం.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 08,కొత్తగూడెం : సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు, మహిళా చట్టాలు, హక్కులకు పరిరక్షించు కోవాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆద్వర్యంలో చుంచుపల్లి మండల సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్లో శనివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ ను కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన మహిళా సదస్సులో సాబీర్ పాషా మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో నాటి నుంచి నేటి వరకు పాలకులు మహిళల అభ్యున్నతికి చేసింది శూన్యమన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని అనాదిగా పోరాడుతున్నా నేటికి అమలుకు నోచుకోవడం లేదన్నారు. రోజు రోజుకు మహిళలపూ దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా వీటిని అరికట్టేందుకు ఉన్న చట్టాలను ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. బ్రూణ హత్యలు, ఆడపిల్లల అమ్మకాలు, హింస, వివక్షత వంటి దుశ్చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలో స్త్రీకి సంపూర్ణ గౌరవం దక్కినపుడు, చట్టాలను పకడ్బందీగా అమలు చేసినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, ఆదిశగా ప్రభుత్వాల చర్యలు చేట్టాలని లేనిపక్షంలో మహిళల ఆగ్రహాన్ని చవిచూడకతప్పదని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని చాలా దేశాల్లో శ్రామిక మహిళల పోరాట దినంగా జరుపుకుంటారని గుర్తు చేశారు. అన్యాయానికి గురవుతున్న మహాళలను చేరదీసి వారికి దక్కేవరకు మహిళా సమాఖ్య కృషి చేయాలనీ సూచించారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలందిస్తున్న పలువురు మహిళా ప్రముఖులను మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి ప్రోత్సహించారు. అనంతరం దిశ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ జిల్లా నాయకులూ సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, సమాఖ్య జిల్లా నాయకులు బారిగేలా సంపూర్ణ, రత్న కుమారి, మామిడాల ధనలక్ష్మి, కూరపాటి విజయ లక్ష్మి, మునిగడప పద్మ, మేదిని లక్ష్మి, ధారా లక్ష్మి, భాగ్యలక్ష్మి, నిర్మల, గోనె మణి, పల్నాటి వీణ, షహీన్ , షమీన, పోలమూరి ధనలక్ష్మి, శాంతి, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి ఫౌండేషన్ ఫౌండర్ కనగాల చైతన్య ఆధ్వర్యం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 08, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ధరణి ఫౌండేషన్ ఫౌండర్ కనగాల చైతన్య ఆధ్వర్యం లో భద్రాచలం పట్టణం లో ప్రముఖ వైద్యులు ఎం. గీత పావని కలిసి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా విచ్చేసిన పట్టణ ప్రముఖులు గాదె మాధవ రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ వైద్య రంగం లో విశేష సేవలు అందిస్తున్న పావనిని అభినందిస్తూ, ఈ కార్యక్రమం నిర్వహించిన కనగాల చైతన్యని కూడా భవిష్యత్ లో ఇంకా మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధరణి ఫౌండేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డా" తెల్లం.

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 08,మహిళా అనేది ప్రకృతి ప్రతిగా అందానికి నిర్వచనం ఇంటికి దీపం ఇల్లాలు అమృతాన్ని వర్షించే అమ్మగా అనునాయించే అక్కగా అనురాగాన్ని పంచే చెల్లిగా ఆత్మీయతను కురిపించే భార్యగా ఆమె ఒక కుటుంబానికి ఎంత సుపరిచితురాలో మహిళలకు మన దేశంలో అంత ప్రాధాన్యత ఉందని, మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

శనివారం దుమ్ముగూడెం మండలంలోని బొజ్జగుప్ప ఏకో టూరిజం స్పాట్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావుతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పాత్ర అనేది చాలా ముఖ్యమైనదని, పురుషులతో సమానంగా ఏ రంగంలోనైనా తమ హక్కులను కాపాడుకోవడానికి ముందుండి ఎన్నో విజయాలు సాధించారని ఒక టీచర్ గా, డాక్టర్ గా, పోలీస్ ఆఫీసర్ గా, పైలట్గా రైతు కూలీగా ఇంటి పనులు చేసే పని మనిషిగా ఇలా అన్ని హోదాలలో కూడా సమాజంలో గుర్తింపు తెచ్చుకున్నది మహిళలే అని అన్నారు. భారతీయ సంస్కృతిలో స్త్రీలకు సముచిత స్థానాన్ని అందించారని మనం నిత్యం ఆరాధించే విద్యా శక్తి జ్ఞాన శక్తి స్వరూపురాలైన అమ్మవారు కూడా స్త్రీలే అని ,స్త్రీని ఒక దేవతలా చూడడం ఆమెను జాగ్రత్తగా కాపాడుకోవడం అనేది అనాదిగా మన రక్తంలోనే జీర్ణించిపోయిందని అన్నారు. బోజ్జగుప్ప గ్రామంలోని గిరిజనులు చాలా కష్టజీవులని టూరిజం స్పాట్గా ఏర్పాటు చేయడానికి ఎంతో శ్రమించి ముందుకు వచ్చారని, సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న మన భద్రాచలం లో ఎంతోమంది టూరిస్టులు వస్తూపోతూ ఉంటారని వారికి మన ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయాలు గిరిజన వంటకాలు తెలిసే విధంగా చేయడం కోసం ప్రయత్నం చేశామని అందుకు చాలావరకు సత్ఫలితాలు పొందామని అన్నారు. గ్రామాలలో సహజంగా పండే కరక్కాయలు ఇప్ప పూలు వాటిని అందంగా డిజైన్ చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేసి వాటి ప్రాచుర్యాన్ని తెలపడం కోసం ప్రయత్నిస్తున్నామని అన్నారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు మాట్లాడుతూ మహిళల సమానత్వం మన ఇంటి నుండే ప్రారంభం కావాలని, ఇంట్లో ఆడపిల్లలను మగ పిల్లలను సమానంగా చూడాలని, సమాజంలో మహిళలకు అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని, విద్య, ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని, అమ్మాయిల చదువు ప్రతి కుటుంబానికి వెలుగు ఇస్తుందని, తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛని ఇస్తూ మంచి విద్యను అందించాలని, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ మహిళల సంఖ్య ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని, ఉద్యోగం చేయాలంటే కుటుంబ సభ్యుల ప్రోత్సాహం చాలా అవసరం అని, పనిచేస్తున్న ప్రదేశాలలో మహిళలకు సరైన గౌరవం భద్రత కల్పించాలని అన్నారు.

అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరూ కలిసి జిల్లా కలెక్టర్ మరియు శాసనసభ్యులను సన్మానం చేశారు. దిగ్విజయంగా మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు మహిళలకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని కూడా జిల్లా కలెక్టర్ మరియు శాసనసభ్యులు సన్మానించి అనంతరం గిరిజన మహిళలు తయారుచేసిన రాగిజావను సేవించారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళా శక్తి ఉపాధ్యక్షురాలు సుధారాణి మరియు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలతే అంతిమ తీర్పు

**ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి.**



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి మార్చి 08, శనివారం ఉదయం ఇల్లందు కోర్టు ఆవరణంలో ఇల్లందు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ లోక్ అదాలతో రాజీ పడినట్లయితే ఇరువర్గాలు గెలిచినట్టే అని తద్వారా ఎంతో విలువైన కాలాన్ని డబ్బుని ఆదా చేసుకున్న వారు అవుతారని, లోక్ అదాలత్ లో రాజీ పడిన కేసులకు చట్టబద్ధత ఉంటుందని, పై కోర్టుకు వెళ్లి అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని, లోక్ అదాలతే అంతిమ తీర్పు కనుక కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపినారు. కోర్టు ఆవరణంలో శరత్ మ్యాక్స్ ఐ కేర్ విజన్ నిర్వహించిన ఉచిత నేత్ర పరీక్షలు కార్యక్రమాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించి నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం కోర్టు హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం కక్షిదారుల కోసం చేసిన పులిహోర పొట్లాలు జడ్జి చేతుల మీదుగా పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమాల్లో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. రవికుమార్ నాయక్ ప్రధాన కార్యదర్శి కె. ఉమ మహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు, బ్యాంకు సిబ్బంది, ఇల్లందు డిఎస్పి, సిఐ, పోలీస్ సిబ్బంది, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పొద్దుటూరు నాగేష్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ..



సికె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం గట్టయ్య సెంటర్ మజీద్ ఈ హాలీమా ఖతున్ నందు ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేశారు.రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని ముస్లిం మైనారిటీ సోదరులందరు ఎంతో నిష్టతో ఈ రంజాన్ మాసం ఉపవాస దీక్షలు చేస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,
జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,టౌన్ అధ్యక్షుడు షంసుద్దీన్,మజీద్ కమిటీ సభ్యులు మస్జిద్ కమిటీ సభ్యులు ఎండి సాబీర్ పాషా, ఎండి మన్నాన్,ఎండి రజాక్, ఎండిఖాజా, ఎస్ కె నయీమ్,ఆఫీస్, జవాద్,అబ్దుల్ గఫార్,ఖాజా మెనుద్దీ,అబ్బాస్,ముజాహిద్, తోసిఫ్,పిరోజ్ ,మున్నా,చోటు,చంటి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సశు భాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ..




సికె న్యూస్ ప్రతినిధి
ఖమ్మం మమత క్యాంపస్ పువ్వాడ అజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయం నందు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.
ఈ సందర్బంగా మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మభ్యపెట్టి మహాలక్ష్మి,స్కూటీ లు గాని కళ్యాణ లక్ష్మి,ఉద్యోగం లేని మహిళలకు మూడు వేలు ఇస్తామని చెప్పి పథకాలు అమలులో మోసం చేసిందని అన్నారు.ఇప్పుడు ఈ ప్రభుత్వం చేసిన మోసాలకు ప్రతి మహిళా అక్రోషం వెళ్ళగక్కుతూ ఉన్నారు.
రాబోయే రోజుల్లో చట్ట సభల్లో కూడా మహిళా రిజర్వేషన్ రాబోతుంది.రాబోయే ఎన్నికల్లో అసెంబ్లీ గాని పార్లమెంట్ లో గాని మహిళలకు అవకాశం కల్పిస్తామని అన్నారు.ఇప్పటికే స్థానిక సంస్థల్లో ఏబై పర్సంట్ సీట్లు కేటాయించడం జరిగింది.
మహిళా సాధికారిత కోసం మహిళలకు అన్ని విషయాలలో బిఆర్ఎస్ పార్టీ అవకాశం కల్పిస్తుందని పార్టీ పటిష్ట కోసం పని చేయాలని అన్నారు.
సీడబ్ల్యూసీ చైర్మన్ భారతీరాణి ని సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ భారత రాణి,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మహిళా అధ్యక్షురాలు కొల్లు పద్మ,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, నగర పార్టీ ప్రచార కార్యదర్శి షకీనా,రమ, ఊర్మిళరంగరాజు, సుజాతరెడ్డి, మాధవి, శైలజ,మరియా, గ్లోరి, అడ్వకేట్ ఉబ్బలపల్లి నిరోషా ఖాజాభీజాని ఆస్మా,నూర్జాన్, త్రివేణి, షాహెదా,విజయ లక్ష్మి, ఝాన్సీ, జ్యోతి,నూర్జ జాన్,సల్మా,తదితరులు పాల్గొన్నారు.

## వీల్ చైర్ క్రికెట్ జాతీయ టోర్నీ గెలిచిన క్రీడాకారులకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అభినందన

సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం: నేషనల్ వీల్ చైర్ క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ ఈనెల 5వ తేదీన ఒడిశాలో జరగగా.. మంచి క్రీడా ప్రతిభ చాటి జట్టును విజేతగా నిలపడంలో భాగస్వాములైన జిల్లా వీల్ చైర్ క్రికెట్ క్రీడాకారులను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అభినందించారు. జిల్లాకు చెందిన ఎస్ కే. సమీరుద్దీన్, బండి రాము, జె. సురేష్, హైదరాబాద్ కు చెందిన రమావత్ కోటేశ్వర్, మహమ్మద్ సమీ లతో కలిసి తాము గెలిచిన ట్రోఫీని ఎంపీ గారికి చూపించగా.. ఈ సందర్భంగా వారందరినీ సత్కరించారు. ఎంతో పట్టుదలతో జాతీయ స్థాయిలో క్రీడా ప్రతిభను చాటి జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సమష్టిగా సింగరేణి ఉన్నతికి కృషి చేద్దాం.

- క్రమశిక్షణ, సమయ పాలనతో ఉత్పత్తి, ఉత్పాదకత పెంచాలి.
- రెండు గనుల్లో ఒక షిఫ్ట్ మొత్తం మహిళా ఉద్యోగులతో నిర్వహణ.
- 37 వ సంయుక్త సంప్రదింపుల కమిటీ భేటీలో సీఎండీ ఎన్.బలరామ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చి 08,**సింగరేణి సంస్థను మరింత అగ్రపథంలో నిలపడానికి యాజమాన్యంతోపాటు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం , అధికారుల సంఘం నాయకులంతా సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. ముఖ్యంగా ఉద్యోగుల్లో క్రమశిక్షణ, సమయపాలన పెంచడం ద్వారా ఉత్పత్తి, ఉత్పాదకతలు పెరిగే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శనివారం సాయత్రం గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలతో, అధికారుల సంఘం ప్రతినిధులతో నిర్వహించిన 37 వ జాయింట్ కన్సల్టేటివ్ మీటింగ్ కు అధ్యక్షత వహిస్తూ కంపెనీ భవిష్యత్తుపై పలు కీలక అంశాలను ప్రకటించారు. ఇప్పటి వరకు తెలంగాణకే పరిమితమై ఉన్న సింగరేణి సంస్థ అనతి కాలంలో జాతీయ స్థాయి కంపెనీగా ఎదగనున్నదని, ముఖ్యంగా విదేశాల్లో కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలోకి అడుగుపెట్టనున్నదని తెలిపారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తికి మాత్రమే పరిమితం కాకుండా పలు వ్యాపార విస్తరణ చర్యలను చేపడుతుందని, నేడు అధిక డిమాండ్ ఉన్న కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం ప్రముఖ దేశీయ కంపెనీల ఉమ్మడి భాగస్వామ్యం తో లాభదాయక ప్రాజెక్టులను చేపట్టే అవకాశం ఉందన్నారు. దేశీయ అవసరాల రీత్యా 5 వేల మెగావాట్ల సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోతుందన్నారు. ఇటీవల రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన నిగం లిమిటెడ్ వారితో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పాదనకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని, సుమారు 26 వేల కోట్ల రూపాయలను దీనికోసం కంపెనీ వెచ్చించనున్నదని తెలిపారు. ఇక్కడి నిర్మాణం పూర్తయినట్లైతే 5000 కోట్ల రూపాయల వరకూ ఆదాయం చేకూరనున్నదని, తద్వారా 800 కోట్ల రూపాయల లాభాన్ని సింగరేణి అర్జించే అవకాశం ఉందన్నారు. ఈ ప్లాంట్ల నుండి ఉత్పత్తి కానున్న విద్యుత్తు కొనుగోలుకు 25 ఏళ్ల వరకు రాజస్థాన్ సంసిద్ధంగా ఉందన్నారు.

సింగరేణి సంస్థ కొత్త గనులపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ నుండి మరో నెల రోజుల్లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కాబోతుందన్నారు. 2025-26 లో మూడు కొత్త ప్రాజెక్టులను ప్రారంభించుకోబోతున్నామని వివరించారు. అలాగే దేశంలో ఇతర చోట్ల లాభదాయకమైన ప్రాజెక్టులను చేపట్టే ఉద్దేశం ఉందని ఇవన్నీ కూడా కంపెనీకి బలమైన ఆర్థిక పునాదులు కల్పించడానికేనని ఆయన స్పష్టం చేశారు. నేటి మన కర్తవ్యం కంపెనీని కాపాడుకోవడం అని, దీని కోసం కార్మిక సంఘాలు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు తమ వంతు సహకారం అందించాలన్నారు. ముఖ్యంగా సింగరేణి సంస్థ విజయవంతంగా ముందుకు సాగాలంటే కార్మికులు తమ 8 గంటల షిఫ్ట్ సమయంను పూర్తిగా ఉత్పత్తి కోసం వినియోగించాలని అప్పుడే ఉత్పత్తి వ్యయం తగ్గి, కంపెనీ లాభాల బాటలో నడుస్తుంది అన్నారు. నాణ్యత ప్రమాణాలు పెంచాలని, రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. గతంతో పోలిస్తే సింగరేణి బొగ్గుకు డిమాండ్ తగ్గుతుందని, సింగరేణి బొగ్గు ధరలు ఇతర అమ్మకందారుల ధరల కన్నా కొంత అధికంగా ఉండటం వల్ల వినియోగదారులు సింగరేణి బొగ్గు కొనడానికి వెనకాడుతున్నారని, ఈ పరిస్థితిలో కంపెనీ ముందుకు సాగాలంటే ఉత్పత్తి వ్యయం భారీగా తగ్గించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, మరియు కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ జనక్ ప్రసాద్, నాయకులు నరసింహారెడ్డి, అధికారుల సంఘం సీఎం ఓ ఏ ఐ అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్, కార్యదర్శి నరసింహులు వివిధ సమస్యల పైన తమ సూచనలు సలహాలు తెలియజేశారు. సంస్థ విస్తరణ, ఉత్పాదకత పెంపుదల వంటి విషయాల్లో తాము పూర్తిగా సహకరిస్తామని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో సంస్థ తరఫున డైరెక్టర్లు డి. సత్య నారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్.వి. సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు(పి అండ్ పి), ఈడీ(కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం . సుభానీ, జీఎం సీ.పి.పి. మనోహర్, జీఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్, జీఎం (పర్సనల్) ఐఆర్, పీఎం కవితా నాయుడు, వివిధ కార్పొరేట్ శాఖల జీఎంలు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబానికి చెందిన కోడలు, మామ, మృతి





**మార్చ్ 08 ( సీ కే న్యూస్) చేగుంట:** మెదక్ జిల్లా చేగుంట మండల్ మక్కరాజు పేటలో ఒకే కుటుంబానికి చెందిన మామ కోడలు ఒక రోజు వ్యవధిలో మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మక్కరాజుపేట గ్రామానికి చెందిన ఆరేళ్ల సుమలత (35)ఇంట్లో జరిగిన సంసార విషయంలో గొడవ కారణంగా పురుగుల మందు తాగగా వారిని అంబులెన్స్ లో గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో సుమలతను తరలిస్తుండగా దౌల్తాబాద్ మండలంలోని మాచినపల్లి శివారులో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మామ ఆరేళ్ల పోశయ్య (65) ఆర్ వి యం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. మామ పోచయ్య మృతి వార్త తెలుసుకున్న కోడలు సుమలత హతాశురాలై అపస్మారకస్థితి చేరుకోగా ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆరేళ్ల పోచయ్య దౌల్తాబాద్ మండల పరిధిలో జరిగిన ప్రమాదంలో గాయపడి మృతి చెందగా సుమలత తూప్రాన్ మండలం ఘనపూర్ లో అస్వస్థత గురికాగా తూప్రాన్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. మక్క రాజుపేట గ్రామానికి చెందిన మామ కోడలు ఒకే రోజు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు చోటుచేసుకున్నాయి. మృతి చెందిన సుమలతకు,కూతురు కొడుకు ఉన్నారు.

## మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శెట్టిపాలెం గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో మహిళలకు సన్మాన కార్యక్రమం



**సీకే న్యూస్ వేములపల్లి మార్చి 8 :** జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ కార్యదర్శి అయినటువంటి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తన గ్రామపంచాయతీలోని సిబ్బంది మరియు గ్రామంలోని మహిళలను శాలువాతో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఏ ఒక్క రంగంలో కూడా తక్కువ కాదని నిరూపిస్తున్నారని ఇదే స్ఫూర్తిని తన ముందు తరాలు కూడా అందించాలని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## ఘనంగా అయ్యప్ప కాలనీ వృద్ధాశ్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



- తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో
- మహిళా దినోత్సవం సందర్భంగా వృద్ధాశ్రమంలో సన్మానించి పాలు, పండ్లు, బ్రెడ్ లు పంపిణి
- తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్

**సి కే న్యూస్ షాద్ నగర్:మార్చ్ 8:**రంగారెడ్డి జిల్లా బీసీ మహాసభ అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా బీసీ మహా సభ యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్, ఇరువురి ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ ఆదేశం మేరకు శనివారం రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ నియోజకవర్గంలోని నవోదయం వృద్ధాశ్రమం అయ్యప్ప కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆశ్రమంలో మహిళా వృద్ధులను సగర్వంగా అందరిని శాలువాతో సన్మానించి వారికి పండ్లు, బ్రెడ్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్, బీసీ మహసభ గౌరవ అధ్యక్షులు మహేష్ వర్మ, బిసి మహాసభ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణాజి, రంగారెడ్డి జిల్లా బీసీ మహాసభ అధ్యక్షురాలు అనుష గౌడ్, బీసీమ సభ ప్రధాన కార్యదర్శి జూలపల్లి అనసూయమ్మ ముదిరాజ్, బిసి మాసభ మహిళా జూలపల్లి పుష్పలత, బిసి మహాసభ గౌరవ సభ్యులు పద్మ కృష్ణయ్య, బీసీ మహాసభ సంస్కృతం విభాగం జిల్లా అధ్యక్షులు కూతలు వేణుగోపాల్, బీసీ మహాసభ కోశాధికారి వెంకటాచారి, బీసీ మహాసభ కార్యనిర్వాక కార్యదర్శి చల్ల భరత్, బిసి మహాసభ సభ్యులు శ్రీనివాస్ చారి, యాదవ్, మలేష్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శెట్టిపాలెం గ్రామంలో మహిళలకు సన్మాన కార్యక్రమం



**సీకే న్యూస్ వేములపల్లి మార్చి 8 :**శనివారం వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోతున్నారని కొన్ని సందర్భాలలో పురుషులు చేయలేని సాహసాలు కూడా మహిళలు చేస్తున్నారని అలాగే తెలంగాణ రాష్ట్రములో రేవంత్ రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కొనసాగించారని అలాగే స్వయం సహాయక సంఘాలలో వడ్డీ లేని రుణాలు ఇస్తున్నారని మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్లు కేటాయించడం 500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడం గృహలక్ష్మి కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తుండడం రవాణా రంగంలో కూడా దూసుకుపోవడానికి ఆర్టీసీ బస్సులు మహిళా సంఘాలకు ఇవ్వడం ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందని రాబోయే రోజులలో కూడా మహిళలు కాంగ్రెస్ పార్టీ వెన్నుదన్నుల ఉండాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ పల్లా వీరయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పళ్ళ వెంకటయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుసిరెడ్డి వెంకటరెడ్డి, యూత్ నాయకులు పల్లా అశోక్, ఇరుగు ఎల్లయ్య, బొంతు పుల్లయ్య, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మార్కెట్ మాజీ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ పీటర్ నాయక్ మరియు బోథ్ విక్టరీ పాస్టర్స్ అసోసియేషన్



**సి కె న్యూస్ ప్రతినిధి:**
నాలుగు రోజుల క్రితం బోథ్ నియోజకవర్గం మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీ భోజన్న సతీమణి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా. పీటర్ నాయక్ లకావత్ మరియు బోథ్ నియోజకవర్గ విక్టరీ పాస్టర్ అసోసియేషన్ సభ్యులు వ్యక్తిగతంగా వెళ్లి మార్కెట్ మాజీ చైర్మన్ భోజన్న ని మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢమైన సంతాపన్ని ప్రకటించినట్లు వారు మీడియాకు తెలిపారు.

ఇందులో పాల్గొన్నవారు పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్. పీటర్ నాయక్ లకావత్ మరియు అసోసియేషన్ ప్రెసిడెంట్ పాస్టర్ నెహెమ్యా , నేరడిగొండ మోరీయా హార్వెస్ట్ చర్చ్ సీనియర్ పాస్టర్ క్రాంతి కుమార్ , బోథ్ హార్వెస్ట్ చర్చ్ సీనియర్ పాస్టర్ పిడుగు సునీల్ , ఇచ్చోడా ఎబినేజర్ చర్చ్ సీనియర్ పాస్టర్ కరుణాకర్ , రాజకీయ ప్రముఖులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఉద్యోగుడి మహిళలకు సన్మాన కార్యక్రమం



**సికే న్యూస్ వేములపల్లి మార్చి 8:** జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగ శనివారం వేములపల్లి మండలం అన్నపురెడ్డిగూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయుడు అయినటువంటి గుర్రం విజయభాస్కర్ రెడ్డి స్థానికంగ హొటల్లో,పెట్రోల్ బంకులలో,తన సొంత పొలంలో పనిచేసే మహిళలను శాలువా కప్పి పూల బొకేలనిచ్చి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడున్న సమాజంలో మహిళలు ఏ ఒక్క సందర్భంలో పురుషులతో సమానంగ వెనుకకు వచ్చే సందర్భం కాదని కావున వారికి ఇచ్చే గౌరవం ప్రతి ఒక్క పురుషుడు ఇవ్వవలసిందేనని ఆయన అన్నారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు బండ్లపల్లి సైదులు శ్రీ లక్ష్మీ హొటల్ యజమాని మహిళా సన్మాన గ్రహీతలు,రేణుక,సుజాత, ముత్తమ్మ,అపర్ణ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

# మగువే జగమంతా....!

- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు
- కేక్ కట్ చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి, విజయ దంపతులు
- వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు ఘన సన్మానం

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** మహిళలు ప్రతి అంశంలోనూ స్వతంత్రంగా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ ముందుకు సాగాలని,

ఇంటా...బయట అన్నింటా జగమంతా మగువే కీలకమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు కొంగర జ్యోతిర్మయి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలకు చెందిన వివిధ వర్గాల మహిళామణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి విజయ దంపతులు కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తూ.... సమాజ సేవకు తను వంతు పాటుపడుతున్న మహిళలను ఓబీసీ మహిళా వైస్ చైర్మన్ హారిక నాయుడు, ఇతర మహిళలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్లపూడి భద్రకాళి, జ్యోతి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సరోజిని, కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు దామా స్వరూప, కీసర పద్మజా రెడ్డి, శ్రీ కళా రెడ్డి, తాళ్లూరి జ్యోతి, అమ్మ ఆశ్రమ నిర్వాహకురాలు మంజుల, పంచాయతీ సెక్రటరీ రాధా రాణి, తిరుపతమ్మ, రమాదేవి, ఇటికాల లత, రుడావత్ రమాదేవి, మాజీ సర్పంచ్ మౌనిక, శ్రావణి, సమీరా తదితరులు పాల్గొన్నారు.



## సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నిర్వహించబడును

**జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణణ్**



**అనకాపల్లి సీ కే న్యూస్ మార్చి 8:** జిల్లాలో ఎన్నికల కోడ్ ముగిసినందున ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమంను యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణణ్ తెలిపారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ప్రజలకు మరింత సమర్థవంతంగా అమలు చేసే నిమిత్తం జిల్లాలోని కలెక్టరు కార్యాలయంతో పాటు, డివిజను, మండల, మున్సిపల్ కార్యాలయాలలో మరియు గ్రామసచివాలయాలలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించుటకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

కావున సోమవారం ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు తమ సమీప రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, మండల తహశీల్దార్ మరియు మునిసిపాలిటీ కార్యాలయంలతో పాటు గ్రామ సచివాలయాలలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకొనవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## విద్యానిధి పాఠశాలలో మహిళ దినోత్సవ వేడుక



**అమలాపురం సీ కే న్యూస్ మార్చి 8:** స్థానిక విద్యానిధి పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక ఘనంగా జరిగింది. పాఠశాల చైర్మన్ ఎ. బి. నాయుడు. మహిళా దినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడారు. 1908 సంవత్సరంలో అమెరికాలో మహిళలు శ్రామిక హక్కుల కోసం పోరాడినప్పుడు, 1910 క్లారా జెడ్ జెట్ కిన్ అనే జర్మన్ మహిళా నాయకురాలు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రారంభించాలనే ప్రతిపాదనను ముందుకు తెచ్చిందన్నారు. 1911 లో తొలిసారి ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ లలో ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారని ఐక్యరాజ్య సమితి 1975 లో దీనిని అధికారికంగా గుర్తించిందన్నారు. స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే జీవం లేదు, స్త్రీ లేకపోతే సృష్టే లేదు అని తెలియజేస్తూ ప్రతి స్త్రీని గౌరవించాలని అటువంటి గౌరవం ఉన్న చోట దేవతలు ఆనందిస్తారని తెలియజేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శ్యామల మాట్లాడుతూ అన్ని రంగాలలో స్త్రీలు ముందంజలో ఉన్నారన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ టి. మాధవి , కాలేజీ ప్రిన్సిపల్ సుబ్బరాయుడు, క్వార్డినెటర్ ఆంటోనీ తదితరులు మహిళా దినోత్సవ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మహిళలందరినీ సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి : రిటైర్డ్.డీ.జీ.ఎమ్ (బి.ఎస్.ఎన్. ఎల్)కె.సత్యనారాయణ







**అనకాపల్లి సీ కే న్యూస్ మార్చి 08 :** విద్యార్థులు విద్యార్థి దశ నుండే తమ లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి రిటైర్డ్.డీ.జీ.ఎమ్ (బి.ఎస్.ఎన్.ఎల్) కె.సత్యనారాయణ తెలిపారు. శనివారం అనకాపల్లి మండలం రేబాక గ్రామం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ వార్షికోత్సవం జరిగింది,ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొన్నరు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే లక్ష్యం, ఆరోగ్యం, వ్యాయామం, ఆర్థికం చాలా అంశాల పైన అవగాహన పెంచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకొని పరిశ్రమల అవసరలాకు తగ్గట్లు తమను తాము మాలుచుకోవాల న్నారు. విద్యార్థులు తమ అట పాటలతో అందరిని అలరించారు ఈ కార్యక్రమం లో విభాగ అధిపతులు, లెక్చరర్ లు, సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు

# సింగరేణి లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 08,**శనివారం న కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్ నందు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు మెరుగు విద్యా చందన, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్), డిఆర్డిఏ భద్రాద్రి కొత్తగూడెం హాజరు కావడం జరిగింది. విశిష్ట అతిథులుగా శాంతపురి సుజాత, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, భద్రాచలం డాక్టర్ సాగరిక కట్ట అబ్స్టెట్రిషియన్, గైనకాలజీ అండ్ లాప్రోస్కోపీ సర్జన్ మాతా శిశు హాస్పిటల్ కొత్తగూడెం హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమమునకు కన్వీనర్ గా కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ సింగరేణి సేవా అధ్యక్షురాలు జి.పద్మజా కోటిరెడ్డి వ్యవహరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలకు చేరాలని, ప్రతి ఒక్క మహిళ ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని, కష్టపడి చదివి ఉన్నత స్థాయిలను చేరుకోవాలని అన్నారు. ఉద్యోగాలలో పురుషులకు సమానంగా మహిళలు పోటీ పడుతున్నారని అన్నారు. ఇప్పటికే మహిళల ను చైతన్యం వచ్చిందని, మునుముందు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. అలాగే ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో అక్కడే సుఖసంతోషాలు వర్థిల్లుతాయని అన్నారు. ఈ సంవత్సరమునకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని యాక్షన్‌ను వేగవంతం చేయండి అనే థీమ్‌తో జరుపుకుంటున్నారు. ఈ థీమ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే, మహిళల పురోగతిని వేగవంతం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా వ్యూహాలు, వనరులు మరియు కార్యకలాపాలను గుర్తించి, వాటి అమలుకు మద్దతు ఇవ్వడం. మహిళలు సమాజంలో అన్ని రంగాలలో సమాన అవకాశాలు పొందాలి, వారి హక్కులను కాపాడాలి. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, మహిళల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలి.నేటి ఆధునిక యుగంలో సాంకేతికత అన్ని రంగాలలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో, మహిళలు సాంకేతిక రంగంలో రాణించడం, సమాన అవకాశాలు పొందడం, డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండటం వంటి అంశాలపై అవగాహన కల్పించడం ఈ థీమ్ యొక్క ముఖ్య ఉద్దేశం. మహిళ తన యొక్క జీవితాన్ని కూతురుగా, భార్యగా తల్లిగా మంచి బంధువుగా సమాజంలో తన ధర్మాన్ని నెరవేర్చి కుటుంబా నికి నిర్విరామంగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా మహిళలకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉత్తమ మహిళలుగా శ్రీమతి మెరుగు విద్యా చందన, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్), డిఆర్డిఏ భద్రాద్రి కొత్తగూడెం శ్రీమతి శాంతపురి సుజాత, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, భద్రాచలం మరియు శ్రీమతి డాక్టర్ సాగరిక కట్ట అబ్స్టెట్రిషియన్ %ఽ% గైనకాలజీ అండ్ లాప్రోస్కోపీ సర్జన్ మాతా శిశు హాస్పిటల్, కొత్తగూడెం లను సన్మానించడం జరిగింది.అనంతరం సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా వారిచే సాంస్కృతిక కార్యక్రమాలతో ఈ కార్యక్రమానికి విచ్చేసిన వీక్షకులను అలరించడం జరిగింది. ఆ తదుపరి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అలాగే సాంస్కృతిక కార్యక్రమాల లో పాల్గొన్న వారికి ప్రోత్సాహ బహుమతులను అందించడం జరిగింది.అలాగే ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ నందు అండర్ గ్రౌండ్ లో వివిధ హోదాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వీసం కృష్ణవేణి, అంబటి మౌనిక, మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీ లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జీఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ.ఉపేందర్ బాబు, సింగరేణి సేవా ఇంచార్జ్ అధ్యక్షురాలు జి.పద్మాజా కోటిరెడ్డి, జీకే ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ రమేష్, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ఉషశ్రీ ప్రహ్లాద్, షాముండేశ్వరి నరసింహారావు, విజయ సోమశేఖర్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, జి. సంఘమిత్ర, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్, సేవా సెక్రటరీ వై.అనిత, ఫాతిమా రజాక్, జే. నాగమణి గట్టయ్య, షకీల్, దారా కావ్య వెల్ఫేర్ ఆఫీసర్ ట్రైనీలు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకి సేవ

- మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మాజీ కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం
- మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి మాజీ కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్
- దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం





**సి కే న్యూస్ షాద్ నగర్:మార్చ్ 8:**మహిళలు అన్ని రంగాల్లో ముందున్నప్పుడే కుటుంబంతో పాటు దేశం అభివృద్ధి సాధిస్తుందని 6వ వార్డ్ మాజీ కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో దేవాలయానికి వచ్చిన మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు చదువుతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ మగవారితో సమానంగా పోటీ పడాలని సూచించారు. మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, ఎంసాని నర్సింలు, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, ఆగీరు శేఖర్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి





**– ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి**



**పరవాడ సి కే న్యూస్ మార్చ్ 8:** మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్ ఆకాంక్షించారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎంపీడీవో ధర్మారావు ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఒక చెల్లిగా అక్కగా అమ్మగా అత్తగా అవ్వగా తన జీవితాంతం ఎన్నో పాత్రలు పోషించగల గొప్ప వ్యక్తి స్త్రీ అని కొనియాడారు.మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం బాగుంటుందని, కుటుంబాలు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్నారు. రాష్ట్రం బాగుంటే దేశం బాగుంటుందన్నారు. అందుకే ప్రభుత్వం

నామినేటెడ్ పదవులో 50 శాతం మహిళలకు కేటాయిస్తూ చట్టం చేశారన్నారు. వివిధ రంగాలలో మహిళలు సాధించిన కృషి, విజయాలను గుర్తించడానికి వారిని అభినందించడానికి ఈ దినోత్సవం ఒక ప్రత్యేక వేదిక అని చెప్పుకోవాలి అని గుర్తు చేశారు. నేటి సమాజంలో మహిళలు ఎన్నో అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారన్నారు. మహిళలపై జరుగుతున్న అన్ని రకాల వివక్షలను వదిలి, వారికి మగవారితో సమానంగా అవకాశాలు కల్పించాలని ఈ మహిళా దినోత్సవం సందర్భంగా కోరుకుందాం. ఒకప్పుడు మహిళలు ఇంట్లోంచి బయటికి వచ్చే పరిస్థితి ఉండేది కాదని , కానీ ఇప్పుడు మహిళలకు విద్య అందడంతో పాటు, ఓటు హక్కు, ఉద్యోగాలు చేసే అవకాశాలు ఏర్పడ్డాయి అని పేర్కొన్నారు. అలాగే అంతరిక్షాన్ని తాకుతున్న స్త్రీలు కూడా ఉన్నారని., ఈ ప్రపంచంలో విజయాలు సాధిస్తున్న ప్రతి మహిళకు నా శుభాభినందనలు తెలియజేస్తున్నానన్నారు. అనంతరం కేక్ కట్ చేసి, అధికారులు, డ్వాక్రా మహిళలు ఎంపీపీ ని ఈ సందర్భంగా సన్మానించారు.అనంతరం మండలం లో ఉన్న ఉత్తమ డ్వాక్రా ఓం గణపతి గ్రూప్ సభ్యులకు ఎంపీపీ చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పి. ఎస్ రాజు , రావాడ సర్పంచ్ మోటారు సన్యాసి నాయుడు, సుపురిండెంట్ రాంబాబు, ఎ పి ఎం రంగారావు, డ్వాక్రా వి.ఓ.ఎ లు , డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.